www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 28 జనవరి 2023
5
చిత్తూరు



పాతపెన్షన్ విధానం కొనసాగించాలి



ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పనివిధానం అమలు చేయాలని, వేతన సవరణ అమలు చేయాలనే డిమాండ్ల సాధన కోసం శుక్రవారం యునైటెడ్ ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యుఎఫ్‌బిఒ) నేతృత్వంలో బ్యాంకు ఉద్యోగులు ఇండియన్ బ్యాంకు ప్రధాన కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు మురళీకృష్ణ, వినోద్‌కుమార్, శ్రీహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఇండియన్, స్టేట్‌బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రబ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.



కుప్పంలో లోకేష్ పూజలు

మార్మోగిన 'యువగళం'

లోకేష్ వెంటే 'పసుపు'దళం
కుప్పంలో 'పాదయాత్ర' ప్రారంభం
ఆశీర్వదించిన మామ బాలకృష్ణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, గుడిపల్లి, కుప్పం

కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకూ సాగనున్న లోకేష్ పాదయాత్ర శుక్రవారం ఉదయం 11.03 నిమిషాలకు ప్రారంభమయ్యింది. పూజలు, ప్రార్థనల అనంతరం ప్రజలతో మమేకం అవుతూ లోకేష్ ముందుకు కదిలారు. ఆయన వెంటనే వందలాదిగా పసుపుదళం కదిలింది.. హిందూపురం ఎంఎల్ఎ, స్వయానా మామ బాలకృష్ణ,రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆశీర్వదించి పాదయాత్రను దగ్గరుండి ప్రారంభింపజేశారు. వేలాదిమందితో భారీ బహిరంగసభ సాగింది. కుప్పం పురవీధుల్లో నారా లోకేష్ 'యువగళం' మార్మోగింది. సినీ హీరో తారకరత్నకు అస్వస్థత మినహాయించి మరే ఇతర చిన్న ఘటన లేకుండా జరగలేదు. హీరో బాలకృష్ణ దగ్గరుండి గ్రీన్‌ఛానల్ ద్వారా కుప్పం నుంచి బెంగుళూరుకు తారకరత్నను తరలించేందుకు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. భయపడాల్సిన అవసరం లేదని టిడిపి శ్రేణులకు తెలిపారు.

భయం తన బయోడేటాలో లేదని, యువతకు హామీ ఇస్తున్నానని, త్వరలోనే యువతకు ప్రత్యేకంగా మ్యానిఫెస్టో తెస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్ని? ప్రైవేట్ ఎన్ని, స్వయం ఉపాధి ద్వారా ఎన్ని ఉద్యోగావకాశాలు కల్పిస్తామో స్పష్టంగా అందులో ప్రకటిస్తామన్నారు. ప్రతి ఏటా డిఎస్‌సి ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తామనినారా లోకేష్ హామీ ఇచ్చారు. పాదయాత్రలో తొలిరోజు 'కలసికట్టుగా ఉద్యమించి జాదూరెడ్డిని ఇంటికి పంపిద్దాం' అని పిలుపునిచ్చారు. లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. జనం సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర ఎనిమిదిన్నర కిలోమీటర్ల దూరం సాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పులివర్తి నాని, అమర్నాథ్ రెడ్డి, వర్ల రామయ్య, వంగవీటి అనిత, నిమ్మల రామానాయుడు, చినరాజప్ప పాల్గొన్నారు.



విభజన హామీల సాధనకై...

యువత నడుం బిగించాలి

'ప్రత్యేక హోదా' యాత్ర సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - క్యాంపస్

'భారతదేశం గుజరాత్‌కు చెందిన అతి పెద్ద వ్యాపారవేత్తల జాగీరా... ఢిల్లీపై పోరాటానికి యువత నడుం బిగించాలి' అని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా విభజన హామీల సాధనా కమిటీ అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియంలో శుక్రవారం ప్రత్యేక హోదా విభజన హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక సమర యాత్ర శుక్రవారం తిరుపతికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్వీయూలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చలసాని శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం అదాని, అంబానీ వంటి బడా వ్యాపారవేత్తల యొక్క జాగీరా అని ప్రశ్నించారు. కేంద్రం యొక్క అత్యుత్తమ వ్యాపార పరిమితులన్నీ ఆ రెండు కంపెనీలకు మాత్రమే అప్పజెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలోని పోలవరం, కష్ణపట్నం, మల్లవరం, కియా వంటి పరిశ్రమలు అన్నిటినిఆ రెండు కంపెనీలకు అప్పగించడం సిగ్గుచేటు అన్నారు. ఇటీవల గుజరాత్‌కు ఒక లక్ష 30 వేల కోట్ల రూపాయలను ట్రైన్ రహదారులు, ట్రైన్ ల కోసం ఖర్చు చేశారన్నారు. పార్లమెంటు సాక్షిగా ప్రత్యేక హెూదా విభజన హామీలకు తాము ఎప్పుడూ మద్దతు పలుకుతామని చెప్పిన బిజెపి అధికారంలోకి వచ్చాక విస్మరించిందన్నారు. పాచిపోయిన లడ్డు పవన్ కళ్యాణ్ తమతో పాటు పోరాటానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న మాట్లాడుతూ అల్ప బుద్ధి వాడికే అధికారం ఇచ్చిన చందాన మోడీ పరిపాలన సాగుతుందన్నారు. ఈ పరిపాలనకు అడ్డుకట్ట వేసేందుకు విద్యార్థులు యువకులు సమిష్టిగా పోరాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఈ సమరస యాత్ర ఓట్ల కోసమో నోట్ల కోసమో చేయలేదని ఆంధ్ర ప్రజల ధనమాన ప్రాణ హక్కుల కోసం చేస్తున్నామన్నారు. ఈ యాత్రను జగన్మోహన్ రెడ్డి జరగకుండా అడ్డుకుంటే హైకోర్టు ద్వారా అనుమతి తీసుకొని 25వ తేదీ అనంతపూర్ లో ప్రారంభించామన్నారు. రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈ సమరస యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఎస్ ఎఫ్ ఐ జాతీయ మాజీ సభ్యులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి కేసులు అంటే భయపడి హెూదాను పక్కన పెట్టాడని తీవ్రంగా విమర్శించారు. పోలవరం, విశాఖ వంటి ప్రాజెక్టులు, కడప ఉక్కు పరిశ్రమకు విద్యార్థులు యువత పోరాటాల ద్వారా మాత్రమే సాధించుకోగలమని అన్నారు. ఎంతో మంది నాయకులు అధికారం దాహం కోసం ఎన్నికల డ్రామాలు, పగటివేషగాళ్లు రూపంలో మైకులు పట్టుకొని సొంత ప్రయత్నాల కోసం తప్ప రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం పోరాడిన వ్యక్తులు రాష్ట్రంలో కనిపించలేదన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక హక్కుల కోసం ప్రజల యొక్క ధనమాన అభిమానాల కోసం విద్యా ఆరోగ్య సంస్థలను తీసుకురావడం కోసం ప్రత్యేక హెూదా విభజన హామీల సాధన అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేడు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమరస యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్. జయచంద్ర, నేతలు లెనిన్ బాబు, మాధవ కష్ణ, చిన్న, చలపతి, రామానాయుడు, సుబ్రహ్మణ్యం, విశ్వనాథ్, వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న వి.నాగరాజు

రేపు ఉచిత వైద్య శిబిరం

చిత్తూరు అర్బన్: జైన్ సంఘం నేతృత్వంలో ఆదివారం స్థానిక రాములవారి గుడి వీధిలోని జైన్ ప్రార్థనా మందిరంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జైన్ సంఘం ప్రతినిధి సుభాష్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో తిరుపతికి చెందిన అరవింద్ ఐ ఆసుపత్రి నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్స్‌కు ఎంపికైన వారిని ఉచిత రవాణా, భోజనం ఖర్చులతో ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఉచిత కంటి పరీక్షల కోసం ఆధార్ జిరాక్స్ తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు.

పీఎం అవార్డుకు జిల్లా అభివృద్ధి పనులు పంపాలి

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల గురించి 2021 నుంచి సెప్టెంబర్ 2022 వరకు ఉన్న పథకాలను వివిధ కార్యక్రమాలపై పీఎం అవార్డుకు ఇన్నోవేషన్స్ జిల్లా స్థాయి నుంచి పంపాలని కేంద్ర పరిపాలన రిఫార్మ్స్ ప్రజా స్పందన అడిషనల్ కార్యదర్శి అమర్నాథ్ పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న జిల్లా కలెక్టర్లు తో అడిషనల్ కార్యదర్శి వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించంచారు. జిల్లా నుంచి ఈ కాన్ఫరెన్స్ కు జాయింట్ కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కార్యదర్శి మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ రం గంలో, పోషణ అభి యాన్ లో, గర్భిణీ స్త్రీలు వారి ఆరోగ్యం పట్ల రక్తహీనత ఉన్న వారి ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న చర్య లు అంగన్వాడీ కేం ద్రాల్లో ఇస్తున్న ఆహా రం వారికి అదనంగా ఇస్తున్న ఆహారం గురించి పొందు పర చాలనన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీలను భాగస్వామ్యం తో అందరూ అధికారు లు, జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికా రులు,సామాజిక కార్యకర్తలు మిషన్ డైరెక్టర్లు, మహిళా శిశు సం క్షేమ సంస్థలు ఈ ఇన్నోవేషన్స్ పంపాలనన్నారు.

గృహ నిర్మాణ పనుల్లో వేగం పెరగాలి : జేసీ

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

గృహ నిర్మాణాలకు సంబంధించి చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో అనుప్పల్లి వద్ద జరుగుతున్న భూ సేకరణ, గహ నిర్మాణ పనులను శుక్రవారం జాయింట్ కలెక్టర్ డా.ఎస్. వెంక టేశ్వర్ పరిశీలిం చారు. చిత్తూరు నగరంలో వివిధ ప్రాంతాలకు సంబంధించిన గహ లబ్ధిదారులకు అనుప్పల్లి వద్ద ఇప్పటివరకు సుమారు 4వేల మందికి ఇంటి స్థలాలు ఇచ్చారు. పలువురికి గహ నిర్మాణాల కోసం స్థలాలు కావాలని భారీ ఎత్తున దరఖాస్తులు రావడంతో జిల్లా యంత్రాంగం భూసే కరణ చేయాలని నిర్ణయించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ రేణుక, తహసీల్దార్ పార్వతి ఇతర అధికారుల తో కలిసి భూ సేకరణ చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు.



జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరు లోపల పూర్తిగా స్థలాన్ని గృహ నిర్మాణాలకు అనువుగా ఏర్పాటు చేయాలని, ఈ పను లను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు.

జగనన్న హౌసింగ్ కాలనీలో నిర్దేశించిన లక్ష్యం మేరకు హౌసింగ్ నిర్మాణాలు పూర్తి చేయించాలని నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. కమిషనర్ శుక్రవారం ఉదయం బండపల్లి -1, 2, తేనబండ లే అవుట్లలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇల్లు నిర్మిస్తున్న లబ్ధిదారులతో మాట్లాడారు. ఇల్లు నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, ఇందుకోసం అవసరమైన సహకారాన్ని అందిస్తామని వివరించారు. అనంతరం ఇళ్ల నిర్మాణాల్లో పురోగతిపై హౌసింగ్ అధికారులు, అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను మార్చి 15 కల్లా పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, నరసింహ, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

31న పాత వాహనాల వేలం

చిత్తూరుఅర్బన్: కలెక్టరేట్‌లోని పాత ప్రభుత్వ వాహనములు ఈ నెల 31 వ తేదిన 11 గంటలకు కలెక్టరు వారి కార్యాలయములో జిల్లా రెవెన్యూ అధికారి సమక్షంలో బహిరంగ వేలం వేయనున్నారు. ఆసక్తి కలిగినవారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. 10వేలు జిల్లా రెవిన్యూ అధికారి, చిత్తూరు వారి పేరు మీద సోమవారం సాయంత్రం 5.00 గంటలలోపు డి.డి. కట్టి కలెక్టరు వారి కార్యాలయము నందు జిల్లా రెవిన్యూ అధికారి వారికి అందజేయవలయును. ఇతర వివరములకు డి ఆర్ ఓ చాంబర్ లోని ప్రోటోకాల్ విభాగంలో సంప్రదించాలని తెలియజేశారు.

74.96 ఎకరాల అసైన్‌మెంట్ భూములు ప్రభుత్వ పరం

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

గత 12 సంవత్సరాలుగా వివిధ స్థాయి ల లో పెండింగ్ లో ఉన్న కేసులను పరి శీలించి మొత్తం 74.96 ఎకరాలు ప్రభుత్వ పరం అయ్యేటట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తీర్పు ఇచ్చారు. దీంతో ఈ భూమి మొత్తం ప్రభుత్వ పరం కానుంది. అసై న్మెంట్ భూముల ను పొంది విజయపురం మండలంలోని పాత ఆర్కాడ్ లోని మహా రాజపురం, శ్రీహరిపురం లలో ఈ భూములను గతం లో అసైన్మెంట్ పట్టాలు గా ఇవ్వగా వాటిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని చెన్నైకి చెందిన పలు వురు ఈ ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఇందు లో పవన్ కుమార్ అనే వ్యక్తి వద్ద నుంచి 16.13 ఎకరాలు, సి వి ఎస్ రవి ప్రసాద్ నుంచి 12.8 ఎకరాలు, చంద్రశేఖర రెడ్డి నుంచి 8.96 ఎకరాలు, రాజేష్ కుమార్ వద్ద నుంచి 19.27 ఎకరాలు, రాజేష్ కుమార్ నుంచి 0.78 ఎకరాలు, మూర్తి నుంచి 13.92 ఎకరాలు మరియు అమత ఎస్టేట్ కు చెందిన 3.1 ఎకరాలు మొత్తం 74.96 ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. రివిజన్ పిటిషన్ ప్రకారం డి కే టి భూములను వీరు కొనుగోలు చేయడం జరిగింది.1977 ప్రకారం అసైన్మెంట్ భూములు కొనుగో లు చేయకూడదు. తమిళనాడులోని చెన్నైకి చెందిన వీరు కొనుగోలు చేసుకుని అనుభవించడం జరుగుతూ వస్తోంది. 2011లో రివిజన్ పిటిషన్ వేయగా జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ప్రస్తుతం ఈ నిర్ణ యం తీసుకున్నారు. ఇటీవల కాలంలో 400 ఎకరాలకు పైగా భూములను ప్రభుత్వ పరం చేసిన జాయింట్ కలెక్టర్ ప్రస్తుతం విజయ పురం మండలంలో ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది.

చిరుధాన్యాల సాగును పెంచాలి

చిత్తూరుఅర్బన్: జిల్లాలో రబీ సీజన్‌లో చిరుధాన్యాలు విరివిగా సాగు చేస్తారని, ఈ సాగు విస్తీర్ణం ను మరింత పెంచాలని జాయింట్ కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కార్య దర్శులు అరుణ్ కుమార్, వీర పాండియన్ లు టెలి కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణం గా 674 హెక్టార్లలో చిరుధాన్యాలు సాగవుతాయని ఇప్పటి వరకు 174 హెక్టార్లలో పంట వేయడం జరిగిందని, ఈ పంట ద్వారా 700 మెట్రిక్ టన్ను లువరకు ఈ పంట ఉత్పత్తి అవుతుంద ని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం బదులు చిరుధాన్యాలను ఇవ్వాలని భావించడం జరిగిందని. ఇందుకోసం పంటను విరివిగా వేసి మద్దతు ధర క్వింటాల్ 3,575 రూపాయలు పొంద వచ్చునన్నారు. రేషన్ దుకాణాలకు సరఫరా చేసే చిరు ధాన్యాలు రైతులు కావాలని అనుకున్న తిరిగి రేషన్ షాపుల ద్వారా ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. రైతులకు మద్దతు ధర ఇచ్చే అవకాశం ఉన్నందు న ఈ పంటను విరివి గా సాగు చేయాలని ఆ విధంగా రైతులను ప్రోత్సహిస్తామని తెలిపారు. జిల్లాలో గుడిపల్లి, రామ కుప్పం, శాంతిపురం బైరెడ్డిపల్లి,వి.కోట గంగవరం, కుప్పం పలమనేరు, పెద్ద పంజాణి, చౌడేపల్లి బంగారు పాల్యం యాదమర్రి, తవణం పల్లి,గుడిపాల,ఐరాల మండలాలలో సాగు చేస్తారన్నారు. ఈ ఏడాదిని అంత ర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా భావించడం వల్ల ప్రజలలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంతోపాటు చిరుధాన్యాల సాగును మరింతగా ప్రోత్స హించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లావ్యవసాయ అధికారి మురళీ కష్ణ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణపై దృష్టి పెట్టండి

చిత్తూరుఅర్బన్: శిశువులు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహిం చాలని ఎట్టి పరిస్థి తులలోను శిశు మర ణాలు జరగ కూడ దని, బాల్య వివా హాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధవహించాలని, యువతకు స్కిల్ డెవెలప్ మెంట్ ద్వారా యువతకు శిక్షణ , ఉపాధి అవకాశాలు కల్పించాలని సి.ఎస్. జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శు క్రవారంసాయంత్రం అమరావతి నుండి స్కిల్ డెవల ప్మెంట్, గ్రామీణ అభి వద్ధి, వైద్యఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, స్పందన, గడపగడపకు మన ప్రభుత్వం, సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు సంబంధించిన వివిధ శాఖల కార్యదర్శుల తో కలసి అన్ని జిల్లా ల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.

ప్రతి నెలా 27న భవిష్య నిధిపై అవగాహన

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

కార్మికుల భవిష్యనిధికి సంబంధించి సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని కార్మికుల భవిష్య నిధి సంస్థ నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శు క్రవారం ఉదయం స్థానిక డిఆర్డిఏ సమావేశం నందు కార్మికుల భవిష్య నిధి సంస్థ రీజనల్ కమిషనర్ డాక్టర్ జ్ఞానేంద్ర కుమార్ కనేజియా పర్యవేక్షణలో ప్రవేటు ప్రభుత్వ రంగ సంస్థల యజమానులు, హెచ్ ఆర్ లు ఉద్యోగులు, పింఛన్ దారులకు 'నిధి ఆప్కే నికట్' ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికుల భవిష్యనిధి సంస్థ తిరుపతి కార్యాలయ సభ్యులు ప్రేమ్ లాల్, హేమాద్రి పాల్గొన్నారు.

క్లాప్ యూజర్ ఛార్జీల వసూళ్లు వేగవంతం చేయండి

చిత్తూరు అర్బన్ : నగర పాలక సంస్థ పరిధిలో "క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా" యూజర్ చార్జీల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం వీడియో సమావేశం ద్వారా "క్లాప్" కార్యక్రమంపై వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. వార్డుల వారీగా క్లాప్ యూజర్ చార్జీల డిమాండ్, వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. నెలవారి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంహెచ్వో డా.లోకేష్ పాల్గొన్నారు.

అనధికార లేఔట్లతో...'చుడా' ఆదాయానికి గండి

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

చుడా పరిధిలో లేఔట్లు వేసి ప్లాట్లు విక్రయించాలంటే చుడా, మున్సిపల్ అప్రూవల్ తప్పని సరిగా తీసుకోవాల్సి ఉటుంది. అప్రూవల్ కోసం చుడా, నగర పాలక సంస్థ నిబంధన మేరకు చలానా కట్టాలి. అనుమతుల కోసం నిబంధన మేరకు రోడ్లు, డ్రైనేజి, పార్కు ఇలా అనేక నిబంధనలున్నాయి. ఎలాంటి నిబంధనలు పాటించకపోగా చుడా, మున్సిపాలిటీ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అప్రూవల్ కోసం చుడా, మున్సిపాలిటీలకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా అనధికార లేఔట్‌తో ప్లాట్ల విక్రయాలు జరిగిపోతున్నాయి. సిబ్బంది కొరత, పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా ఈ తతంగం నడుస్తోందనే ఆరోపణలున్నాయి. మరో వైపు రాజకీయ పలుకుబడితో అనధికార లేఔట్లు వెలుస్తున్నాయని, చుడా, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇలాంటివాటిపట్ల చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.



చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని కుప్పం మినహా జిల్లాలోని 661 గ్రామాల్లో 5.176 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. చుడా పరిధిలో లేఔట్లు ఏర్పాటు చేయాలన్నా.... ప్లాట్లు విక్రయించాలన్నా అనుమతి తప్పని సరిగా మున్సిపాలిటీల్లో టౌన్‌ప్లానింగ్ అధికారులు పరిశీలించి అనుమతి మంజూరు చేయాలి, గ్రామాల్లో రెవిన్యూ సర్వేయర్, గ్రామ కార్యదర్శి అనుమతి తీసుకోవాలి. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా అనధికారికంగా ప్లాట్లు వేసి పెద్ద ఎత్తున విక్రయాలు చేపడుతున్నారు. అనుమతులు లేని ప్లాట్లు కొనుగోలు చేస్తున్నా లబ్ధిదార్లు మున్సిపాలిటి, గ్రామ పంచాయితీలు కల్పించే మౌళిక వసతులైన విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజిలకు నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు.

అధికార లేఔట్ల కట్టడి ఎక్కడ

చుడా పరిధిలోని మున్సిపాలిటీలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అనధికార లేఔట్లకు అడ్డుఅదుపులేకుండాపోతోంది. జిల్లా కేంద్రంలోనే ఇలాంటి అనధికార లేఔట్లు అత్యధికంగా ఉన్నట్లు సమాచారం. అలాగే మండలాల్లో కూడా ఎలాంటి అనుమతుల లేకుండా నిబంధనలకు విరుద్ధంగా లేఔట్లు వెలుస్తున్నాయి. ఇలాంటి అనధికార లేఔట్ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండితో పాటు ప్లాట్లు కొనుగోలు చేసిన లబ్ధిదార్లకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ఇలాంటి వాటిపై మున్సిపల్, గ్రామ రెవిన్యూ అధికారులు ఓ కన్నేసి అధికార లేఔట్లను కట్టడి చేయడంతో పాటు లబ్ధిదార్లు మోసపోకుండా చూడాలని ఇంటి నిర్మాణం కోసం ప్లాట్లు కొనుగోలు చేసే లబ్ధిదార్లు కోరుతున్నారు.

అనుమతులు తప్పని సరి

ప్లాట్లు కొనుగోలు చేసే ముందు చుడా అప్రూవల్ తీసుకున్నారా లేదా అని పరిశీలించుకొని కొనుగోలు చేయాలి. అనుమతుల లేని ప్లాట్లు కొనుగోలు చేయడం మంచిది కాదు. అనధికార లేఔట్ల విషయంలో చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. గ్రామీణ ప్రాంతాల్లో రెవిన్యూ అధికారులు, మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. చుడా కార్యాలయాన్ని సంప్రదించి అనుమతులున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకోవచ్చు.

చుడా ఛైర్మెన్
పురుషోత్తంరెడ్డి

రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

రాజ్యాంగ హక్కులు, మతసామరస్యాన్ని కాపాడుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపు నిచ్చారు. 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాలు, వామపక్షాలు ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ 1949 నవంబర్ 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి దశ, దిశ నిర్దేశిస్తూ రాజ్యాంగ పీఠికను ఇచ్చారన్నారు. ఇప్పటివరకు రాజ్యాంగానికి లోబడే ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని, అయితే నేడు అధికారంలోకి వచ్చిన మతోన్మాద బిజెపి గత ఏడు సంవత్సరాలుగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుర్రప్ప, సిపిఎం నాయకులు ప్రసాద్, దళిత సంఘాల నాయకులు రవి, జోసెఫ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరులో ప్రతిజ్ఞ చేస్తున్న సిపిఎం శ్రేణులు

విద్యార్థి ఆపరేషన్‌కు మిథున్‌రెడ్డి సాయం



ప్రజాశక్తి-రొంపిచెర్ల: అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థికి ఆపరేషన్ నిమిత్తం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి రూ.1.2 లక్షలను విరాళంగా ఇచ్చారు. ఎంపీ పంపిన ఆర్థిక సహాయాన్ని విద్యార్థి తల్లిదండ్రులు రొంపిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, జడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి చేతుల మీదగా అందుకున్నారు. స్థానిక కొలిమి వీధికి చెందిన ఫైరోజ్ ఆలీ కుమారుడు తన్వీర్ ఆలీ (11) రొంపిచర్ల పాఠశాలలో నాలుగోమ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. గుండె జబ్బు నయం కావడానికి హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయించారు. అయితే మల విసర్జన సమస్య పరిష్కారానికి ఆర్థిక స్తోమత లేక ఆపరేషన్ చేయించలేకపోయారు. సోమవారం ప్రజాశక్తి దినపత్రికలో ఆపరేషన్‌కు సాయం చెయ్యండి అన్న శీర్షికతో ప్రచురించిన కథనంపై మిథున్ రెడ్డి స్పందించి తక్షణ సాయంగా రూ.1.2 లక్షలను స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదూ అందించారు. ఎంపీ మిథున్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని బాలుడి తల్లిదండ్రులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయశేఖర్‌బాబు, సర్పంచులు ఇబ్రహీం ఖాన్, అన్సర్‌బాషా, సుధారాణి, హేమలత, నాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం భాష, కోటా వెంకటరమణ, అబూబకర్, కరీముల్లా, సైపుల్లా ఖాన్, చిన్న నాగరాజా, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు



ప్రజాశక్తి-నగరి: ఏటా జరిగే నగరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఈ ఏడాది జనవరి 2 నుంచి జరిగాయి. ప్రీమియర్ లీగ్ సీజన్-8 పోటీల కార్యనిర్వాహకులు బాబు, దశరథన్, విజయ్ మాట్లాడుతూ ఏటా నగరి ప్రీమియర్ లీగ్ జరుగుతుందని.. ఎవరైతే ఫైనల్‌లో గెలుపొందుతారే వారు తదుపరి నగరి ప్రీమియర్ లీగ్ పోటీలకు కార్యనిర్వాహకులుగా వ్యవహరిస్తారని, ఈసారి ఏకాంబరకుప్పానికి ఆ అవకాశం వరించిందని, తాము ఈ పోటీలను నిర్వహించడానికి సహాయ సహకారాలు అందిస్తూ మొదటి బహుమతిగా రూ.30 వేలు, మూడో బహుమతి రూ.15 వేలు, నాలుగో బహుమతి రూ.5 వేలు అందించారు. రెండో బహుమతి రూ.25 వేలు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు.ఎం.కె.ప్రకాష్, జాతీయ కార్యదర్శి గోవిందస్వామి, పోలీస్ బాలాజీ అందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎలక్ట్రిషియన్ కార్మికులను గుర్తించాలి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఎలక్ట్రియషన్, ప్లంబర్ కార్మికులను గుర్తించాలని ఆ సంఘం కార్యదర్శి సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎలక్ట్రిషియన్ డే కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు అన్సర్‌బాషా ఆధ్వర్యంలో జరిగింది. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎలక్ట్రిషియన్, ప్లంబర్ పనిచేసే కార్మికుల గుర్తింపును నమోదు చేసుకోవాలని.. గుర్తింపు కార్డులతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హత పొందవచ్చన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల బీమా వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి జానకిరామ్, కమిటీ మెంబర్లు గణపతి, హేమశేఖర్, వెంకటేశ్వర్‌రెడ్డి, ముబారక్, జగ్గా సుధీర్, గోపి, కార్మికులు పాల్గొన్నారు.

నేడు రథసప్తమి వేడుకలు



కార్వేటినగరం: కార్వేటినగరంలోని రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఆలయ అధికారి సురేష్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రథసప్తమిని పురస్కరించుకుని శనివారం వేకువ జామున సుప్రభాత సేవ ఉంటుందన్నారు. అలాగే 4.30 నుంచి 5.30 మధ్య శుద్ధి, తోమాలసేవ, పంచాంగ శ్రవణం ఉంటుందన్నారు. అనంతరం 5.30 నుంచి 6 గంటల వరకు ఉత్సవర్ల సమర్పణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం స్వామివారి మూల విరాట్‌ను పట్టు వస్త్రాలు, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువు దీర్చి తిరువీధి ఉత్సవం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని స్వామివారి కపా కటాక్షాలను పొందాలను కోరారు. ఈ క్రమంలో భాగంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు.

పులిచెర్ల: కల్లూరు-దేవలంపేటలో కొలువైయున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆనంతకుమారాచార్యులు తెలిపారు. ఆలయంలో ఉదయం సుప్రభాత సేవతో పూజలు మొదలవుతాయని, 11 గంటలకు గ్రామోత్సవం జరుగుతుందన్నారు. అనంతరం స్వామివారి చక్రస్నానం, ఆలయంలో అన్నదానం కార్యక్రమాలు ఉంటాయన్నారు. రథసప్తమి వేడుకల ఉభయదారులుగా దిగుమూర్తివారిపల్లికి చెందిన మదిరి విజయకుమార్, మదిరి గురుస్వామి కుటుంబసభ్యులు వ్యవహరిస్తారని, భక్తులు పాల్గొనాలని అర్చకులు కోరారు.

వైద్యుడి నిర్లక్ష్యంతో పండుగ ఎద్దు మృతి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: గౌనితిమ్మినేపల్లికి చెందిన వెంకటేష్ అనే రైతు పండుగ ఎద్దును అపురూపంగా పెంచుకుంటూ పశువుల పండుగల సమయంలో పోటీల్లో పాల్గొంటూ నగదు బహుమతి పొందేవాడు. ఈ ఎద్దును ఇటీవల రూ.10 లక్షలకు వ్యాపారులు అడిగినా తాను అమ్మలేదు. ఇటీవల ఎద్దు కొమ్ము ప్రమాదవశాత్తు కొంతమేరకు విరిగింది. దీంతో పశువుల ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలు అందిస్తున్నారు. పశువైద్యాధికారి గురువారం ఎద్దు కొమ్ము పూర్తిగా తొలగించాలని.. ఎద్దు కొమ్మును మధ్యాహ్నం కోయగా సాయంత్రం వరకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఎద్దు మతి చెందింది. దీంతో వైద్యుడి నిర్లక్ష్యంతోనే విలువైన ఎద్దు మతిచెందిందని..వైద్యుడే నష్ట పరిహారం చెల్లించాలని రైతు డిమాండు చేస్తున్నాడు. ఈ విషయంపై తాను పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాసేవకు సత్కారం..!



పాలసముద్రంలో ఎంఈవోకు సన్మానం



అవార్డు అందుకుంటున్న నగరి ఎంపీడీవో చంద్రమౌళి



కార్వేటినగరం: డీఎంపురం హైస్కూల్ శ్రీనివాసులు



ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా నాగరాజు అవార్డు



చౌడేపల్లి ఎంపీడీవో సుధాకర్‌కు సన్మానం



రొంపిచెర్ల అంగన్‌వాడీ టీచర్ అలివేలు



గంగాధరనెల్లూరు: డీసీసీబీ బ్యాంకు మేనేజర్‌కు సన్మానం



అవార్డు అందుకుంటున్న వి.కోట ఎంపీడీవో బాలాజీ



వెదురుకుప్పం పాఠశాలలో శ్యామలకు అభినందనలు

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల విద్యాశాఖాధికారి రాజేంద్రప్రసాద్‌కు శుక్రవారం బలిజకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘన సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం మనోహర్‌నాయుడు మాట్లాడుతూ ఎంఈవోకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎంఈవోగా అవార్డు తీసుకోవడం అభినందనీయమని.. జీవితంలో మరెన్నో ఉన్నతావకాశాలను పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎంతో కషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం శాలువ, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ అంగన్‌వాడీ కార్యకర్తగా అలివేలు

రొంపిచెర్ల: రొంపిచెర్ల అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్న అలివేలు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం చిత్తూరులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ హరినారాయణన్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అవార్డు వరించింది.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా నాగరాజు

రొంపిచెర్ల గ్రామ సచివాలయం-1లో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న నాగరాజుకు చిత్తూరు జిల్లా కలెక్టర్ హరినారాయణ, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రాన్ని గురువారం అందించారు.

ఉత్తమ అధికారులకు అభినందనలు

వి.కోట : ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో ఉత్తమ సేవలందించిన అధికారులు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో సేవా పథకాలు అందుకున్నారు. శుక్రవారం అవార్డులు అందుకున్న వి.కోట ఎంపీడీవో బాలాజీ, ఎంఈవో చంద్రశేఖర్‌లను ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు అభినందించారు.

జూనియర్ అసిస్టెంట్‌కు ఘన సన్మానం

కార్వేటినగరం: మండలంలోని డీఎంపురం హైస్కూల్లో జూనియర్ అసిస్టెంట్‌ను శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ అవార్డును పొందడంతో శుక్రవారం పాఠశాలలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నమశివాయ మాట్లాడుతూ విధి నిర్వహణలో శ్రీనివాసులు చూపిన అంకితభావానికి గుర్తింపు వచ్చినట్లు చెప్పారు. భవిష్యత్‌లో మరెన్నో ప్రశంసలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవో సుధాకర్‌కు ప్రశంసలు

చౌడేపల్లె : మండల అభివృద్ధిలో తనదైన పాత్ర పోషిస్తూ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు గాను చౌడేపల్లి ఎంపీడీవో సుధాకర్‌కు ఉత్తమ సేవా ప్రశంసాపత్రం జిల్లా కలెక్టర్, జడ్పీ ఛైర్మన్ల నుంచి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత బాధ్యతగా పనిచేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రశంసా పత్రం అందుకున్న ఎంపీడీవోకి మండల జడ్పీటీసీ దామోదర్‌రాజు, సింగల్‌విండో ఛైర్మన్ రవి చంద్రారెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, పద్మనాభరెడ్డి, శంకర్‌రెడ్డి, చారాల గోవిందు బాబు, వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

బ్యాంకు మేనేజర్ మహేష్‌కు సన్మానం

గంగాధరనెల్లూరు: రిపబ్లిక్ డే సందర్భంగా చిత్తూరులో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ చేతుల మీదుగా గంగాధరనెల్లూరు డీసీసీబీ బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ మంగపట్నం మహేష్ ఉత్తమ మేనేజర్‌గా అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా గంగాధరనెల్లూరు డిసిసిబి బ్యాంక్‌లో మహేష్‌ను శుక్రవారం పూలమాలలు, శాలువాలతో సిబ్బంది, ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సింగిల్‌విండో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ రమేష్, సూపర్‌వైజర్ విజయ సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుకుప్పం: వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ టీచర్‌గా పనిచేస్తున్న గోను శ్యామల తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం ఆమెను ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

సంక్షేమ ఫలాలతోనే గ్రామాలాభివృద్ధి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: గ్రామాలు సంక్షేమ ఫలాలతోనే అభివృద్ధి చెందుతున్నాయని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని సంక్రాంతిపల్లి సచివాలయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రతిఒక్కరికీ అందుతున్నాయని.. వాటితో నిరుపేదలు అభివృద్ధి చెందుతున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో నేడు విద్యార్థులు బాగా చదువుకుంటున్నారని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని.. రాబోయే రోజుల్లోనూ ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేయడానికి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా ఛైర్మన్ పాలకూరి రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైసీపీ జయకుమార్, జడ్పీటీసీ సోమశేఖర్, విద్యాసాగర్, కిషోర్‌కుమార్‌రెడ్డి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో సమస్యలకు తక్షణ పరిష్కారం



ప్రజాశక్తి-పలమనేరు: సచివాలయాలతో ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం దొరుకుతోందని.. సమస్యల కోసం దూరప్రాంతాల్లోని మండల కేంద్రాలకు పరుగులు తీయాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. శుక్రవారం మొరం పంచాయతీలో నూతనంగా రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.15.75 లక్షలతో నిర్మించిన జగనన్న పాల వెల్లువ మహిళా డెయిరీ, సహకార సంఘం భవనం, రూ.17 లక్షలతో నిర్మించిన ఆరోగ్య కేంద్ర భవనాలను శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు, రేషన్ కార్డులు, ఇంటి పట్టాలు కావాలన్నా.. ఇతర సమస్యలు సైతం సచివాలయాల్లో అర్జీ పెట్టుకున్న 72 గంటల్లోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. అవినీతికి తావులేకుండా సేవలు అందుతాయన్నారు. రూరల్ మండలం నక్కపల్లి గ్రామంలోని శ్రీ బోయకొండ గంగమ్మ దేవాలయ కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పలమనేరు ఏఎంసీ ఛైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, సర్పంచుల సంఘం అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, ఎంపీపీ రోజా, జడ్పీటీసీ మల్లికా రంగనాథం, వైస్ ఎంపీపీలు జయశ్రీ బాలాజీ నాయుడు, గజంద్ర, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్‌కు శాశ్వత చట్టభద్రత కల్పించాలి



ప్రజాశక్తి-పలమనేరు: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులకు శాశ్వతమైన చట్టభద్రత కల్పించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అందులో భాగంగా శుక్రవారం జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ కార్యాలయంలో వేలాయుధం అధ్యక్షతన ప్రజా సంఘాల నాయకులు సబ్ ప్లాన్ పై సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సబ్ ప్లాన్ నిధులు పది సంవత్సరాలు పొడిగిస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 7 హర్షించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు ఇలాంటి పొడిగింపు చర్యలతో కంటి తడుపులా అరకొర నిధులను ఖర్చుపెట్టి మిగిలిన నిధులను దారి మళ్లించి తీవ్రమైన అన్యాయం చేశారని గుర్తు చేశారు. అలా చేయడంతో ఎక్కువ శాతం ఎస్సీ ఎస్టీ కులాల వారు లబ్ధి పొందలేకపోయారని పేర్కొన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎన్నో పోరాటాలు చేశామని అయినా.. తమ గోడు వినిపించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టభద్రత కల్పిస్తే సబ్ ప్లాన్ నిధులు దొడ్డిదారుల్లో వెళ్లకుండా, అలా చేసే అధికారుల పైన చర్యలు ఉంటాయనే భయంతో దారి మళ్లకుండా ఉంటాయని సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం తీసుకున్న నిర్ణయాన్ని పటిష్టంగా చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీల అభివద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో మానవ హక్కుల నాయకులు డీవీ మునిరత్నం, రైతు సంఘం నాయకులు నరసింహులు, శికామణి, బిల్డింగ్ నాయకులు మునిరత్నం, ఎలక్ట్రికల్ యూనియన్ పార్ధసారథి, టైలరింగ్ యూనియన్ శ్రీనివాసులు, మహిళా నాయకురాలు కవిత, వ్యవసాయ కూలీ యూనియన్ మాణిక్యం, వివిధ రంగాల నాయకులు పాల్గొన్నారు.

పలమనేరు పాఠశాలలో అష్టావధానం



ప్రజాశక్తి-పలమనేరు : పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అష్టావధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ అవధాని మల్లెల నాగరాజు అవధానం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష, సంస్కతిని నేటితరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమం నిర్వాహకులు ప్రముఖ కవి మాధవరెడ్డి మాట్లాడుతూ అవధానం ప్రస్తుతం తెలుగు భాషలో మాత్రమే మిగిలి ఉన్న ఒక విశిష్ట ప్రక్రియ అని ఇలాంటి యువకులు అవధానంలోకి రావడం సంతోషించదగిన శుభ పరిణామన్నారు. మాధవ రెడ్డి, తులసినాథం నాయుడు, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, తులసీరామ్, దోర్నాధుల సిద్ధార్థ , దేవరాజు, బాలకష్ణ మూర్తి , శివశంకర్ పాల్గొన్నారు. అవధానం అనంతరం ప్రముఖ సాహితీ పోషకులు శ్రీపురం సీతారామయ్య , ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు జయకుమార్ , వాసుమూర్తిలకు సన్మానం చేశారు.

వెలుగు సీసీ లోకనాథానికి సన్మానం



యాదమరి: వెలుగు మాధవరం క్లస్టర్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిసి లోకనాథం రెడ్డికి మండల వెలుగు మహిళా సమైక్య సంఘమిత్రలు సన్మానం చేశారు. శుక్రవారం మండల వెలుగు మహిళా సమైక్య కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో లోకనాథ రెడ్డి గుడిపాల మండలానికి బదిలీపై వెళ్లడంతో కార్యాలయ సిబ్బంది, సంఘమిత్రలు పూలమాలవేసి సత్కరించారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు వెంకటేష్, సంఘమిత్రలు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడికి పరామర్శ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైసీపీ నాయకుడు శివాడి గ్రామానికి చెందిన ధనుంజయరెడ్డిని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకొని సూచించారు. అనంతరం గుట్టూరులో సర్పంచ్ హరినాథ్ మామ రెడ్డప్ప ఆకస్మికంగా మతి చెందగా మతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆర్. విజయభాస్కర్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాగారెడ్డి, ఎంపీటీసీ జి.డి.బాబు, నిడిగుంట సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యువగళానికి టీడీపీ సైన్యం



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: లోకేష్ పాదయాత్రకు మద్దతుగా బంగారుపాళ్యం మండలాధ్యక్షులు జయప్రకాష్ ఆధ్వర్యంలో నారా లోకేష్ యువగళం పాతయాత్ర కార్యక్రమానికి శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు టీడీపీ జాతీయ నాయకులు నారా లోకేష్ తలపెట్టిన పాదయాత్రకు మద్దతుగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ జయచంద్ర నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కమల్‌నాథ్‌రెడ్డి, లోకనాథనాయుడు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు వాసుదేవనాయుడు, నాగరాజునాయుడు, హేమచంద్రనాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి ధరణినాయుడు, విక్రమ్, శ్రీనివాసనాయుడు, కోకా ప్రకాష్ నాయుడు, కొండేటి శివ, వాణిజ్య విభాగ అధ్యక్షుడు భాష్యం వంశీ చౌదరి, తెలుగు యువత అధ్యక్షుడు రమేష్ బాబు, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు బుస నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



యదమరి: యాదమరి నుంచి లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా శుక్రవారం టీడీపీ నాయకులు తరలివెళ్లారు. రాష్ట్ర బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి వినాయకంగౌండర్, జిల్లా కార్యదర్శి హేమగిరి, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు కొల్లూరు పూర్ణచంద్రరావు, మండల అధ్యక్షుడు మొరార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబీ, ఉపాధ్యక్షుడు సుభాష్ నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటేష్ చౌదరి, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లేరు అమరనాథ నాయుడు, తెలుగు రైతు అధ్యక్షుడు పీఎం వేణుగోపాల్ నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు గుణశేఖర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.



వెదురుకుప్పం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభం కార్యక్రమానికి గంగాధరనెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం మండలం నుంచి ఆ పార్టీ నాయకులు శుక్రవారం తరలి వెళ్లారు. నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ గురుసాల కిషన్‌చంద్, మండల ప్రెసిడెంట్ లోకనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహయాదవ్, నియోజకవర్గం వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి బోడ్డిరెడ్డి, వెంకటరమణారెడ్డి, చెంగల్రాయరెడ్డి, బంగారు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీరాములురెడ్డి, రాజారెడ్డి, మునిరాజారెడ్డి, మోహన్‌యాదవ్, రామకష్ణారెడ్డి, దామోదర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మురళీమోహన్, భాస్కర్ యాదవ్, కుమార్, రామచంద్ర, మల్లికార్జున యాదవ్, నాగిరెడ్డి, పూజారి మునికష్ణారెడ్డి, బాలాజీ రెడ్డి, పవన్ యాదవ్, ధనశేఖర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లి: యువగళం పాదయాత్రకు శుక్రవారం టీడీపీ మండల అధ్యక్షులు కిషోర్‌గౌడ్, మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యంశెట్టి ఆధ్వర్యంలో మండలంలోని తెలుగు యువత, మండల కార్యకర్తలు భారీ ఎత్తున వాహనాలలో బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో తెలుగు యువత భువనచంద్ర, రాజేష్, పలని, శేష గౌడు, రామచంద్ర, వాసు, పార్టీ సీనియర్ నాయకులు వెంకటప్ప, సర్పంచ్ కష్ణమూర్తి, తిప్పారెడ్డి, సమీర్, చెన్నారెడ్డి పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారు.

డ్రైవర్లకు ఏకాగ్రత అవసరం



ప్రజాశక్తి-పుంగనూరు: రోడ్డు భద్రత సూత్రాలను అనుసరించి ఆర్టీసీ డ్రైవర్లు బస్సులను ఏకాగ్రతతో నడపాలని పుంగనూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్రనాయక్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని పుంగనూరు ఆర్టీసీ డిపోలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాలు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 2 వరకు జరుపుకుంటామన్నారు. ముఖ్యంగా డ్రైవర్లలందరూ వ్యక్తిగత క్రమశిక్షణ పాటించాలని కోరారు. అలాగే మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా సెల్ ఫోను డ్రైవింగ్ చేయకుండా ఉండాలన్నారు. ప్రతిఒక్కరూ ఏకాగ్రతతో బస్సు నడపడంతో ప్రమాదాలు అరికట్టవచ్చని చెప్పారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మాస్టర్ శ్రీనివాస్ , డిపో మేనేజర్ సుధాకర్, యూనియన్ సంఘ గౌరవ అధ్యక్షులు జయరామిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సంధ్య, గ్యారేజ్ సూపరింటెండెంట్ రాధాకష్ణ, కరీముల్లా, రామకష్ణ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పిల్లల్లో భాషాభిరుచి కల్గించడం అభినందనీయం

ప్రజాశక్తి-పలమనేరు: పిల్లల్లో తెలుగుభాషపై అభిరుచి కల్గించడం అభినందనీయమని పూర్వ తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి ఆధ్వర్యంలో నిర్మించిన కళామందిరాన్ని ఆయన సందర్శించారు. మిత్రులతో ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు తెలుసుకొని వచ్చానని.. రాష్ట్రంలో ఎవరూ చేయని విధంగా కార్యక్రమాలు చేస్తున్న తులసినాథం నాయుడు, పుష్ప దంపతులను అభినందించారు.